## క్లుప్తంగా

### రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల బాలికల ఎంపిక



రాజమహేంద్రవరంలో ప్రశంసాపత్రం, నగదును అందుకుంటున్న విద్యార్థినులు

గోపాలపురం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు కౌశల్ పోస్టర్ ప్రెజెంటేషన్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ తాళ్లూరి ఉమాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరంలోని లాలాచెరువు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో జరిగిన పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎం.సంజన, ఎనిమిదో తరగతి విద్యార్థిని డి.లిఖిత జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతులతో పాటు రూ.4 వేల నగదును అందుకున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు చెప్పారు.

### ప్రతి కుటుంబ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను అందిస్తున్న ఎంపీపీ యల్లారేశ్వరి

ఉండ్రాజవరం: రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి అన్నారు. ఉండ్రాజవరం సచివాలయం–3లో గురువారం ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకోవచ్చన్నారు. ఉండ్రాజవరం పీహెచ్‌సీ వైద్యులు రాజనాల ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్డ్ ద్వారా 300 పైచిలుకు వ్యాధులకు ఆరోగ్యశ్రీలో ఉచితంగా వైద్యం చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జీఆర్‌కే రాజు, వైస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ, సీహెచ్‌ఓ ఎం.సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు దోనేపూడి సుధాకర్, కార్యదర్శులు ఎస్.సుదీప్తి, ముత్యాల నాగ్, ఆస్పత్రి పర్యవేక్షకులు కె.కుమారి, జిన్నూరి శ్రీనివాసు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన ఉపాధ్యాయులు

దేవరపల్లి: తమ సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును కోరారు. గురువారం స్థానిక అంబటి సత్యనారాయణరావు జెడ్పీ హైస్కూలు వద్ద పలువురు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను వివరించిన ఉపాధ్యాయులు, ఈ నెల 18 నుంచి జనవరి 8 వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఎమ్మెల్యేకు తెలిపారు.

### మహిళా అధ్యక్షురాలు సునీతను కలిసిన అనసూయ



అమరావతిలో పోతుల సునీతకు శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న అనసూయ

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీతను ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ గురువారం అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి మండలం చిన్నాయగూడేనికి చెందిన ఆచంట అనసూయ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పోతుల సునీతతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యసలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి అనసూయ కృతజ్ఞతలు తెలిపి, శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నట్టు ఆమె తెలిపారు.

### దారవరంలో వై ఏపీ నీడ్స్ జగన్

చాగల్లు: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం దారవరంలో సచివాలయ పరిధిలో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటికీ తిరిగి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. పల్లెనిద్ర చేశారు. పార్టీ నాయకులు గంగ్రోతు సురేంద్రకుమార్, జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ మద్దుకూరి రవిప్రసాద్, ఎంపీటీసీ ఉబా భాగ్యవతి, వుండవల్లి వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ అంబటి మురళి పాల్గొన్నారు.

**జగనన్న పాలన దేశానికే ఆదర్శం**

నిడదవోలు : పట్టణంలో నాలుగో వార్డులో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుని కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు రంగా వెంకటేశ్వరరావు ఆర్థికసాయంతో 100 మందికి పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, జేసీఎస్ కన్వీనర్ షేక్ చాన్‌బాషా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



తిమ్మరాజుపాలెంలో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పల్లారావు, పార్టీ శ్రేణులు



వేలివెన్నులో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ నందిగం భాస్కర రామయ్య



చాగల్లులో బైక్ ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు



కొవ్వూరు ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి

# పేదల జీవితాల వెలుగు జగన్

- అంబరాన్నంటిన జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు
- గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు



గోపాలపురం వైఎస్సార్ జంక్షన్ వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తలారి, మండల నాయకులు



పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు

దేవరపల్లి: వినూత్న సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగునింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వక్తలు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల నేపథ్యంలో వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, వివిధ వర్గాల వారు పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవరపల్లిలోని తన క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు. ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధనరావు, జెడ్పీటీసీ పాట్టి స్వర్ణలత, గోపాలపురం జెడ్పీటీసీ కాకులపాటి స్వర్ణలత, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, పామాయిల్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు మేడిబోయిన గంగరాజు, పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గారపాటి రమాప్రభ, మండల అధ్యక్షురాలు కడలి హైమావతి, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, ఎంపీటీసీ పల్లికొండ రామలక్ష్మి, నాయకులు దుగ్గిన గంగాధర్, కుసులూరి వెంకటసతీష్, మాధవరపు వెంకటేశ్వరరావు, గడా రాంబాబు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. స్థానిక అంబటి సత్యనారాయణరావు జెడ్పీ హైస్కూల్లో జన్మదిన వేడుకలు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సమక్షంలో నిర్వహించారు.

**రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

గోపాలపురం: గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోపాలపురం సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. 108లో ఆస్పత్రికి వెళుతున్న గర్భిణికి పండ్లు, రూ.వెయ్యి నగదును ఎమ్మెల్యే వెంకట్రావు అందజేశారు. ఎంపీపీ వుండవల్లి సత్యనాయణ, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధన్, జెడ్పీటీసీ కాకులపాటి లలిత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎంతటి కష్టమైనా ఎదుర్కొనే నేత**

నిడదవోలు : పట్టణంతో పాటు నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లో ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు భారీ కేక్‌ను కట్ చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 70 మంది నాయకులు, యువత, జగన్ అభిమానులు రక్తదానం చేశారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పార్టీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు ఆధ్వర్యంలో రోగులకు భోజన వసతి కల్పించారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు మంగండి కృపానందం, నాయకులు ముళ్లపూడి శ్రీనివాసచౌదరి, మద్దిపాటి ఫణీంద్ర, వెలగన పొలయ్య, కొయ్యే సూరిబాబు, ఎస్‌కే వజీరుద్దీన్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. పట్టణంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సీహెచ్ పద్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు.

**వేలివెన్ను గ్రామంలో..**

ఉండ్రాజవరం: వేలివెన్ను గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెడ్పీటీసీ నందిగం భాస్కర రామయ్య గ్రామ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు. సొసైటీ అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణబ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు. పాలంగిలో ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, సర్పంచ్ బోక్క శ్రీనివాసు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. దమ్మెన్నులో సర్పంచ్ గుర్లజర్ల సత్యనారాయణ కేక్‌ను కట్ చేసి పంచారు. పాలంగి శివారులోని తణుకు రోడ్డులో ఉన్న నిరుపేదలకు మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆరేపల్లి వెంకటేష్ భోజనాలను అందజేశారు.

**మాట తప్పని వ్యక్తి సీఎం జగన్**

నిడదవోలు రూరల్: ప్రతి హామీని నెరవేర్చి, మాట తప్పని నేతగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు అన్నారు. నిడదవోలు మండలంలోని తిమ్మరాజుపాలెం, తాడిమళ్ల, పెండ్యాల, సమిశ్రగూడెం, విజ్జేశ్వరం గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ముప్పిడి చంద్రశేఖర్, ఎంపీటీసీ పడాల రంగారావు, సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**అనంతపల్లిలో పేదలకు వస్త్ర, అన్నదానం**

నల్లజర్ల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు అనంతపల్లిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంచిపెట్టారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. సర్పంచ్ కమలకుమారి, ఉప సర్పంచ్ కలం సత్యనారాయణ, ఎంపీటీసీ యడ్లపల్లి మార్త పాల్గొన్నారు. ప్రకాశరావుపాలెంలో వైఎస్సార్ సీపీ నాయకుడు ముత్తిన నరేష్ ఆధ్వర్యంలో జగనన్న ఇళ్ల కాలనీ వద్ద మూడు వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. దూబచర్లలో మండల కోఆప్షన్ మెంబరు సయ్యద్ మునాఫ్ వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు.

**భారీ ఎత్తున బైక్ ర్యాలీ**

చాగల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా చాగల్లులో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పేదలకు, పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు అందజేశారు. చాగల్లు ప్రధాన వీధుల్లో భారీఎత్తున బైక్‌ర్యాలీ చేశారు. పార్టీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగ్రోతు సురేంద్రకుమార్, వైస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, పార్టీ మండల గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు జుట్టా కొండలరావు పాల్గొన్నారు. చాగల్లు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి కేక్ కట్ చేశారు. దారవరంలో సర్పంచ్ మద్దుకూరి రవి ప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మొక్కలు నాటి, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ ఉబా భాగ్యవతి, పార్టీ నాయకులు వుండవల్లి వెంకటేశ్వరరావు, కార్పొరేషన్ డైరెక్టర్ పొన్నాడ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు. బ్రాహ్మణగూడెంలో పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య కేక్ కట్ చేశారు. చిక్కాల, కలవలపల్లి గ్రామాల్లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**మహిళలు, వృద్ధులకు దుస్తుల పంపిణీ**

తాళ్లపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా తాళ్లపూడిలో మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎంపీపీ పోశిరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు. పోచవరంలో మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పెద్దేవంలో నాయకులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. గజ్జరంలో సర్పంచ్ గండి రాంబాబు, తాడిపూడిలో సర్పంచ్ నామా శ్రీనివాస్, వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, పెద్దేవంలో సర్పంచ్ తిరిగిపల్లి వెంకటరావు, బల్లిపాడు, మలకపల్లి, తిరుగుడుమెట్ట, అన్నదేవరపేట, నానిప్రక్కిలంకలో వేడుకలు జరిపారు. తాళ్లపూడి సచివాలయం వద్ద ఉద్యోగులు కేక్ కట్ చేశారు.

### ప్రజల హృదయాల్లో జగనన్నకు సుస్థిర స్థానం

- హోం మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. పట్టణంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచా రు. అంతకుముందు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నవ రత్నాల సృష్టికర్త, సంక్షేమ సారథి జగన్‌మోహన్‌రెడ్డి పాలన స్వర్ణ యుగమన్నారు. ఈ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు చేకూరిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్య, వైద్య రంగాల్లో కీలక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం ద్వారా పేదవాడికి వైద్యంపై బెంగలేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో 12 శాతం ఉన్న పేదరికాన్ని ఆరు శాతానికి తగ్గించిన ఘనత జగనన్నదే అన్నారు. మహిళా సాధికారత కోసం వైఎస్సార్ ఆసరా, చేయూత, కాపునేస్తం, ఈబీసీ నేస్తం వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో 32 లక్షల ఇళ్లు మహిళలకు పుట్టింటి కానుకగా ఇంటి స్థలం, ఇళ్లు అందించారన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గంగ్రోతు అంజనీ దేవి, అన్నదేవరపేట సొసైటీ అధ్యక్షుడు పోసిన శ్రీకృష్ణ దేవరాయులు, నాయకులు వరిగేటి సుధాకర్, ఉప్పులూరి సూరిబాబు, బత్తి నాగరాజు, నగ్గళ్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత సేవా కార్యక్రమాలు



కొవ్వూరు మండలం దొమ్మేరులో దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వీరన్న

కొవ్వూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు పట్టణంలో శ్రీరామా సొసైటీ అధ్యక్షుడు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వేమగిరి డివైన్ ఐ ఫౌండేషన్, పరమహంస యోగానంద కంటి ఆస్పత్రి, కొవ్వూరుకు చెందిన జాయ్ దంత వైద్యశాల, రాజానగరానికి చెందిన లెనోరా దంత వైద్యశాలలకు చెందిన వైద్యులు, సిబ్బంది రోగులకు సేవలందించారు. వైస్ చైర్‌పర్సన్ గంగ్రోతు అంజనీదేవి, కౌన్సిలర్ బత్తి నాగరాజు, అంకోలు లీల్లిపద్మలీల తదితరులు పాల్గొన్నారు. దొమ్మేరులో దివ్యాంగులకు దుప్పట్లు, భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఐ.పంగిడిలో పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చొటుపల్లి వీరన్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లు పంచారు. మల్లవరంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, స్వీట్లు పంచి, భోజనం ఏర్పాటు చేశారు. సర్పంచ్ గోశాల నాగర్జున, మాజీ సొసైటీ అధ్యక్షుడు కామన రత్నాజీ పాల్గొన్నారు. కాపవరంలో పార్టీ మండల అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ సుంకర పద్మిని, నాయకులు పాల్గొన్నారు. ఆరికిరేవులలో సొసైటీ అధ్యక్షుడు చావా నానిబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్లు, స్టడీ మెటీరియల్, పుస్తకాలను పంచారు. పట్టణంలో మెయిన్‌రోడ్డు, మెరకవీధిలో వైఎస్సార్ విగ్రహాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి నివాళులర్పించారు. క్రిస్టియన్‌పేట అంబేడ్కర్ విగ్రహం వద్ద చైర్‌పర్సన్ రత్నకుమారి, బెన్ని దంపతులు కేక్ కట్ చేశారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నేతలు రుత్తల భాస్కరరావు, నగ్గళ్లపాటి శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ గంగ్రోతు అంజనీదేవి, పెనకనమెట్ట సావరంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, మద్దూరులో సొసైటీ అధ్యక్షుడు తోట నారాయణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

## విద్యారంగంలో పెనుమార్పులు తెచ్చిన జగన్

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



దేవరపల్లిలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో పెనుమార్పులు తెచ్చి కార్పొరేట్ విద్యను అందిస్తున్నారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. సీఎం జగన్ జన్మదినం సందర్భంగా గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం మండలాల జెడ్పీ హైస్కూళ్లలో ఎనిమిదో తరగతికి చెందిన 870 మంది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ తిరుమలదాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియంతో పాటు సాంకేతిక విద్యను అందించడానికి ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌లు అందజేస్తుందన్నారు. ఒక్కొక్క ట్యాబ్ రూ.33 వేల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేసి, విద్యార్థులకు అందజేస్తున్నట్టు వివరించారు. పేద పిల్లలకు అందిస్తున్న ట్యాబ్‌లపైనా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతి పిల్లవాడు చదువుకోవాలని డాక్టర్ అంబేడ్కర్ కలలు కన్నారని, దీనిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చుతున్నారని చెప్పారు. నియోజకవర్గంలో 870 మంది విద్యార్థులకు మొదటి విడతగా రూ.3.22 కోట్ల వ్యయంతో ట్యాబ్‌లు అందజేస్తున్నట్టు తెలిపారు. మిగిలిన విద్యార్థులకు రెండో విడతలో అందజేస్తామన్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో 2,147 మంది విద్యార్థులుండగా, తొలి విడతలో 870 ట్యాబ్‌లు అందిస్తున్నట్టు ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, దేవరపల్లి, గోపాలపురం మండలాల జెడ్పీటీసీలు పొట్టి స్వర్ణలత, కాకులపాటి లలిత, గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, పామాయిల్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు మేడిబోయిన గంగరాజు, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, ఎంపీటీసీ పి.రామలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు కె.హైమావతి, ఎంఈఓలు, హెచ్‌ఎంలు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

- ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



కానూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్ అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చి పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. కానూరు ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతికి చెందిన 103 మంది విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో చదువు మానకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా వసతి, విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, నాడు నేడు వంటి పథకాలతో నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.272.76 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు వివరించారు. నిడదవోలు నియోజకవర్గంలో 33 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 2,245 ట్యాబ్‌లు అందిస్తున్నామన్నారు. నాడు నేడు పథకంలో నియోజకవర్గంలో రూ.21.76 కోట్లతో తొలిదశలో అభివృద్ధి చేశామని, రెండో దశలో రూ.20 కోట్లతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజనీ, ఎంఈఓ స్వరూప్, వైఎస్సార్ సీపీ నాయకులు వీరమళ్ల సత్యనారాయణ, కొమ్మిశెట్టి రాము, సర్పంచ్ భావన మధు పూర్ణచందు, సొసైటీ అధ్యక్షుడు కరుటూరి భాస్కరరావు పాల్గొన్నారు.

## 26 నుంచి తిరునాళ్లు

నిడదవోలు రూరల్: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో కోటసత్తెమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలు ఈనెల 26 నుంచి 30 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ బళ్ల నీలకంఠం (శివ) గురువారం తెలిపారు. నిడదవోలు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో కోటసత్తెమ్మ తిరునాళ్ల వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు ఆవిష్కరించారు.

## సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే పాలన



కానూరులో సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు

పెరవలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయం, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు అన్నారు. కానూరు గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాయల భవనాన్ని, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా 664 సర్వీసులు ప్రజల ముంగిటకే వచ్చాయన్నారు. గ్రామంలో రూ.35 కోట్లతో సంక్షేమాన్ని, రూ.25.52 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు వివరించారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా తాము చెప్పిందే చేశామని, అందుకే ధైర్యంగా ప్రజల ముందుకు వచ్చి, మరోసారి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజనీ, సర్పంచ్ భావన మధు పూర్ణచందు, పార్టీ నేతలు వీరమళ్ల సత్యనారాయణ, పొట్టి రాంబాబు, బీరా రాజు, కొమ్మిశెట్టి రాము, కరుటూరి గోపి, తోట సురేష్, అంబటి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

**ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు**

ఉండ్రాజవరం: అర్హులందరికీ ఇళ్ల వద్దకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు అన్నారు. మోర్త గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు ఆలపాటి నరేంద్ర ఆధ్వర్యంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలు పొందిన వివిధ పథకాల లబ్ధిని వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, మనబడి నాడు–నేడు, ఆసరా వంటి పథకాలు ప్రజల ఆర్థికాభ్యున్నతికి దోహదం చేశాయన్నారు. జెడ్పీటీసీ నందిగం భాస్కర రామయ్య, సర్పంచ్ చిటికెన సుజని, ఎంపీటీసీలు జానీ నాగలక్ష్మి, వెలిగట్ల రాణి, ఉప సర్పంచ్ దాపర్తి రాం సందీప్, చిటికెన శ్రీనివాసు, ఈద్పుగంటి వెంకట సుబ్బారావు, పాతూరి వెంకట్రావు, తాడిగడప రమేష్, కంటిపూడి సూరిబాబు, శ్రీని మురళీకృష్ణ పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ విజయానికి సమైక్యంగా పని చేయాలి

- రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత



ఊనగట్లలో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత

చాగల్లు: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమైక్యంగా పనిచేయాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. ఊనగట్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం కేక్ కట్ చేశారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ అవినీతి, లంచాలకు ఆస్కారం లేకుండా, ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా మెరుగైన పాలన అందిస్తున్నారన్నారు. సీఎం జగన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో జగనన్నను మరోసారి సీఎంగా గెలిపించాలని కోరారు. గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు గంగ్రోతు సురేంద్రకుమార్, జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ మట్టా వెంకట్రావు, ప్రగళ్లపాటి సుబ్బారావు, పిల్లి నాగరాజు, వీరవల్లి శివ, వీరమళ్ల కిషోర్, వీరవల్లి సత్యనారాయణ, అయినం నాగరాజు, మేకా సురేష్ తదితరులు పాల్గొన్నారు.